# పుడమిని మురిపించిన 'హరితహారం'

- పచ్చదనంతో ప్రకృతి పరవశింజేసిన సీఎం కేసీఆర్ సంకల్పం
- 'తెలంగాణకు హరితహారం' యావత్ ప్రపంచానికే ఆదర్శం
- హరితోత్సవంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి అజయ్‌కుమార్
- ఖమ్మం వెలుగుమట్ల అర్బన్ పార్కులో మొక్కలు నాటిన మంత్రి



మాట్లాడుతున్న మంత్రి అజయ్‌కుమార్, చిత్రంలో ఎమ్మెల్సీ మధు, డీసీసీబీ చైర్మన్ కూరాకుల, కలెక్టర్ గౌతమ్, సీపీ విష్ణు, ఖమ్మం నగర మేయర్ నీరజ,

రఘునాథపాలెం, జూన్ 19: ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన 'తెలంగాణకు హరితహారం' కార్యక్రమం పుడమి తల్లిని మురిపించిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. పర్యావరణాన్ని కాపాడాలన్న సీఎం కేసీఆర్ హరిత సంకల్పం ప్రకృతిని కూడా పరవశింజేసిందని అన్నారు. దశాబ్ది వేడుకల్లో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం వెలుగుమట్ల ఫారెస్ట్ అర్బన్ పార్కులో సోమవారం జరిగిన హరితోత్సవానికి మంత్రి అజయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్సీ తాతా మధు, కలెక్టర్ వీపీ గౌతమ్‌లతో కలిసి పలు రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'తెలంగాణకు హరితహారం' కార్యక్రమం వరల్డ్ లార్జెస్ట్ ప్రోగ్రాంగా గుర్తింపు పొందిందని వివరించారు. తెలంగాణను పచ్చలహారంలా చూడాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ 'హరితహారం' ద్వారా పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టారని గుర్తుచేశారు. తొమ్మిదేళ్లుగా చేపడుతున్న హరితహారంతో రాష్ట్రంలో అడవుల విస్తీర్ణం గణనీయంగా పెరిగిందని అన్నారు. ఫలితంగానే వాతావరణ సమతుల్యతను కాపాడుకోగలిగామన్నారు. ఇప్పటి వరకూ రూ.10,822 కోట్ల నిధులను వెచ్చించి రాష్ట్ర వ్యాప్తంగా 273.33 కోట్ల మొక్కలు నాటినట్లు చెప్పారు. వెలుగుమట్ల పార్కులోని 100 హెక్టార్లలో 1.56 లక్షల మొక్కలను నాటినట్లు వివరించారు.

**హరితహారం.. బృహత్తరం..: ఎమ్మెల్సీ మధు**

పర్యావరణ పరిరక్షణ కోసం సీఎం కేసీఆర్ చేపట్టిన హరితహారం కార్యక్రమం బృహత్తరమైనదని ఎమ్మెల్సీ తాతా మధు పేర్కొన్నారు. కోట్లాది మొక్కలను నాటడం ద్వారా ఈ కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. మొక్కల నాటడమే పరమావధిగా భావించి పద్మశ్రీ అవార్డు అందుకున్న వనజీవి రామయ్య మన జిల్లా వాడు కావడం మన అదృష్టమని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయనను స్ఫూర్తిగా తీసుకొని విరివిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ వీపీ గౌతమ్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటి వరకు 988 లక్షల మొక్కలను నాటినట్లు చెప్పారు. హరితోత్సవంలో జిల్లాలో 60 వేల మొక్కలు నాటేలా కార్యాచరణ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫారెస్ట్ అధికారులకు ప్రశంసా పత్రాలను మంత్రి అందజేశారు. ముందుగా 9వ విడత హరితహారానికి సంబంధించి జిల్లాలో ఏయే నర్సరీల్లో ఏయే మొక్కలు లభిస్తాయనే వివరాలు పొందుపరిచిన పుస్తకాన్ని మంత్రి ఆవిష్కరించారు. డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, ట్రైనీ శిక్షణ కలెక్టర్ రాధికాగుప్తా, సీపీ విష్ణు, కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి, డీఎఫ్‌వో సిద్ధార్థ్ విక్రమ్‌సింగ్, మేయర్ పునకొల్లు నీరజ, కార్పొరేటర్ రావూరి కరుణ, బీఆర్ఎస్ నాయకులు పగడాల నాగరాజు, సంక్రాంతి నాగేశ్వరరావు, రావూరి సైదుబాబు పాల్గొన్నారు.

## ఎఫ్‌ఆర్‌వో సతీమణికి డీటీ ఉద్యోగం

### నియామక పత్రాన్ని అందజేసిన సీఎం కేసీఆర్



ఎఫ్ఆర్వో సతీమణి భాగ్యలక్ష్మికి ఉద్యోగ నియామకపత్రాన్ని అందజేస్తున్న సీఎం కేసీఆర్

ఖమ్మం, జూన్ 19: భద్రాద్రి జిల్లా చంద్రుగొండ ఫారెస్ట్ రేంజ్ అధికారి చలమల శ్రీనివాసరావు భార్య భాగ్యలక్ష్మికి రాష్ట్ర ప్రభుత్వం డిప్యూటీ తహసీల్దార్‌గా ఉద్యోగం కల్పించింది. ఈ మేరకు నియామక పత్రాన్ని సీఎం కేసీఆర్ సోమవారం హైదరాబాద్‌లో భాగ్యలక్ష్మికి అందజేశారు. విధి నిర్వహణలో ఉండగానే ఎఫ్ఆర్‌వో శ్రీనివాసరావును గొత్తికోయలు దారుణంగా హత్య చేసిన విషయం విదితమే. ఈ హత్యను తీవ్రంగా ఖండించిన ప్రభుత్వం.. ఆయన కుటుంబానికి అండగా నిలిచింది. ఇప్పటికే ఆయన కుటుంబ సభ్యులకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియాను అందించింది. ఖమ్మం నగరంలో 500 గజాల ఇంటి స్థలాన్ని అప్పగించింది.

**సీఎం కేసీఆర్‌కు మంత్రి పువ్వాడ కృతజ్ఞతలు..**

ఎఫ్ఆర్‌వో శ్రీనివాసరావు భార్య భాగ్యలక్ష్మికి డిప్యూటీ తహసీల్దార్‌గా అవకాశం కల్పించి నియామకపత్రాన్ని అందజేయడం పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సీఎం కేసీఆర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దశాబ్ది వేడుకల్లో భాగంగా సోమవారం హైదరాబాద్‌లో జరిగిన హరితోత్సవంలో నియామకపత్రాన్ని అందజేయడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు.

## కేసీఆర్ మానసపుత్రిక.. హరితహారం

### తెలంగాణను ఆకుపచ్చగా తీర్చిదిద్దడమే సీఎం కేసీఆర్ లక్ష్యం

### మణుగూరు హరితోత్సవంలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



హరితోత్సవ వేడుకకు విచ్చేస్తున్న ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



అటవీశాఖ అధికారిని సత్కరిస్తున్న ప్రభుత్వ విప్

సారపాక, జూన్ 19: సీఎం కేసీఆర్ మానసపుత్రిక.. హరితహారం కార్యక్రమమని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు పేర్కొన్నారు. రాష్ట్రాన్ని హరిత తెలంగాణగా తీర్చిదిద్దేందుకు సీఎం కేసీఆర్ అవిశ్రాంత కృషిచేస్తున్నారని అన్నారు. దశాబ్ది వేడుకల్లో భాగంగా మణుగూరులోని రథం గుట్ట అర్బన్ పార్కు వద్ద చేపట్టిన హరితోత్సవంలో సోమవారం ఆయన మొక్కలు నాటి మాట్లాడారు. పర్యావరణాన్ని కాపాడితే మానవాళి మనుగడ సాధ్యమవుతుందని అన్నారు. వానలు వాపస్ రావాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ హరితహారంలో పాల్గొని మొక్కలు నాటాలని, అంతే బాధ్యతగా వాటిని సంరక్షించాలని కోరారు. అప్పుడే హరతహారం లక్ష్యం సంపూర్ణంగా నెరవేరుతుందని అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఈ 9 ఏళ్లలో హరితహారం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో కోట్లాది మొక్కలను నాటామన్నారు. అవన్నీ ఇప్పుడు వృక్షాలుగా మారి గ్రామాలకు పచ్చదనాన్ని పరుస్తున్నాయని అనానరు. అటవీ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ మక్సూద్, పోశం నర్సింహారావు, ముత్యం బాబు, అడపా అప్పారావు, వట్టం రాంబాబు, బొలిశెట్టి నవీన్, రామిడి రామిరెడ్డి, గుడిపూడి కోటేశ్వరరావు, జావేద్‌పాషా, ద్వాలియా, తేజస్వి, కేవీవీఎస్ ప్రసాద్, ఉపేంద్ర, కనకమ్మ తదితరులు పాల్గొన్నారు.

**బైక్ ర్యాలీ ప్రారంభం..**

హరితోత్సవానికి హాజరైన ప్రభుత్వ విప్ రేగాకు ముందుగా అటవీ అధికారులు గౌరవ వందనంతో స్వాగతం పలికారు. అర్బన్ పార్కు వద్ద మొక్కలు నాటిన అనంతరం అటవీశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన బైక్ ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ విప్‌ను ఫారెస్టు అధికారులు సత్కరించారు.

## తెలంగాణకు మణిహారం.. హరితహారం

- అడవుల పునరుద్ధరతో పచ్చదనాన్ని పెంచడమే సీఎం లక్ష్యం
- సత్తుపల్లి హరితోత్సవంలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య



మొక్కలు నాటుతున్న సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

సత్తుపల్లి రూరల్/ సత్తుపల్లి టౌన్, జూన్ 19: తెలంగాణకు మణిహారంగా హరితహారం కార్యక్రమం నిలుస్తోందని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పేర్కొన్నారు. అంతరించిపోతున్న అడవులను పునరుద్ధరించి పచ్చదనం పెంచేందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వివరించారు. దశాబ్ది వేడుకల్లో భాగంగా సత్తుపల్లి మండడలం గంగారం 15వ బెటాలియన్‌లో సోమవారం నిర్వహించిన హరితోత్సవంలో అధికారులు, నాయకులతో కలిసి ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భూభాగంలో 33 శాతం పచ్చదనం ఉండాలనే లక్ష్యంతోనే పెద్ద సంఖ్యలో మొక్కలు నాటేందుకు సీఎం కేసీఆర్ సంకల్పించారని అన్నారు. అడవులను పెద్ద ఎత్తున పెంచిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. బెటాలియన్ బాధ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు సయ్యద్ జమీల్‌బాషా, అంజయ్య, రామానుజం, కరుణాకర్, ఉదయభాస్కర్, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, దొడ్డా హైమావతి, సుభాషిణి, కూసంపూడి రామారావు, మందపాటి శ్రీనివాసరెడ్డి, పాకలపాటి శ్రీనివాసరావు, దాసరి వెంకట్రామిరెడ్డి, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

**రూ.10 వేల కోట్లతో 273 కోట్ల మొక్కలు..**

గ్రీన్ తెలంగాణ ఏర్పాటే లక్ష్యంగా సీఎం కేసీఆర్ రూ.10 వేల కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా 273 కోట్ల మొక్కలు నాటారని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తెలిపారు. పట్టణంలోని నీలాద్రి అర్బన్ పార్కులో సోమవారం ఏర్పాటు చేసిన హరితోత్సవంలో ఆయన మొక్కలు నాటి మాట్లాడారు. రహదారుల వెంట లక్ష కిలోమీటర్ల మేర మొక్కలు నాటడాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఓ యజ్ఞంగా చేపట్టిందని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు మంజుల, సూర్యనారాయణ, సుజాత, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, కూసంపూడి మహేశ్, కొత్తూరు ఉమామహేశ్వరరావు, వనమా వాసు, రఫీ, అంకమరాజు, మట్టా ప్రసాద్, నాగలక్ష్మి, రఘు, అనిల్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## తాలిపేరు అందాలు చూడ తరమా..!



తాలిపేరు
రిజర్వాయర్‌ను
అప్పుడప్పుడే చీకట్లు
ఆవరిస్తున్నాయి..
మబ్బును చీల్చుకుని చిరు
దివ్వెలు వెలిగినట్లు
నక్షత్రాలు
విరజిమ్ముతున్నాయి..
భానుడు పడమర ఒడిలో
సేద తీరుతూ అరుణ
కాంతులను ప్రతీకగా
విడిచాడు.. ప్రకృతి గీసిన
ఈ అందమైన చిత్రాన్ని
'నమస్తే' కెమెరాలో
బంధించింది..

– చర్ల